# "త్రాగుటకేనా, తల్లి కన్నది?"

卐 卐 శ్రీమతి డి. యస్. రాజేశ్వరీ పట్నాయక్ 卐 卐

"రాజ్యం, ఆ చదువేదో కట్టి పెట్టి ఈ వుత్తరం కాస్త చదువమ్మా. అక్క వ్రాసిందేమో" అని, అంటు చెయ్యాన్నాకడుక్కోకుండా నిల్చుంది మా అమ్మ. ఆమెకు తగని భయం వెట్టి ప్రేమ,—కవరు చింపి ఉత్తరం చూస్తే ఆశ్చర్య విషాదాలు నన్ను చుట్టేశాయి. సావధానయై ఉన్న అమ్మకు అక్క ఉత్తరం కాదని చెప్పగా ఆమె నిరుత్సాహంతో వంటింట్లో పనులు చేసుకునేందుకు వెళిపోయింది.

సతీమణుల దౌర్భాగ్యం ఆ జాబులో ప్రతి ఫలించింది. ఆరాటం నా హృదయంలోను శోకవృష్టి కళ్లల్లోను ఒక్కసారి విజృంభించాయి. హృదయంతట్టుకో లేక పురుషుల నిరంకుశ దౌర్జన్యాలపై ఆక్రందన మొనర్చింది. దూరదేశాలకు వలస పోయిన మా స్నేహితురాలు రాధ వ్రాసిన జాబది....

రాజ్యం! నమోవాకం, ఇన్నాళ్లకు నా ఈ జాబు చూచి నీవు ఆశ్చర్యం పొందవచ్చు, గాని తుదివరకు ఈ విషాద గాథ చదివితే మే మెట్టి స్థితిలో నున్నామో తెలుసుకో గలవు. ఇచటకు చేరిన కొన్నాళ్లవరకూ హాయిగా జరిగి పోయింది కాలం. కాని యింతలో మా నాన్న పోవడంతో ఎన్నో కష్టాలు ప్రారంభిచాయి. ఈ పరిస్థితుల్లోనే మా శాంతక్కకు వివాహం జరగడమూ కాపురానికి వెళ్లిన కొద్ది రోజుల్లోనే మా శాంతను బలవంతముగా భగవంతుడు మా నుండి విడ తీయడమూ రెండు సంఘటనలూ వెండితెర వెలుగులాగై పోయింది. అక్కయ్య మరణం మహా ఘోర మైనది... పెళ్లయిన కొన్నాళ్ల వరకు అక్కలోగాని బావలో గాని మార్పు లేమి కానరా లేదు. అన్యోన్య దాంపత్యమని సంతోషించాంగాని కొన్నాళ్లయిన తరువాత బావ త్రాగుడు వ్యసనాల్లో ప్రవీణుడైనాడని అక్క చిన్నబుచ్చుకునేది. అయినా భార్య సందలింపులుగాని భర్త బెదరింపులుగాని జరిగినట్టు రూపించదు. పండుగ పర్వాలొస్తే మా యింట్లో అక్కను ఒక్క రోజుకన్నా ఎక్కువ రోజు లుంచేవాడు కాడు బావ......

ఒక రోజు మా బావ నుండి ఉత్తరం వచ్చింది.

"శాంత అనారోగ్యంగా ఉందనీ కొన్నాళ్లలో ఆమె ఒక పాపకు "అమ్మ" కాబోతోందని. అందరూ సంతోషించాంగాని ఇట్లాంటి దుర్భర కష్టాన్నెదుర్కొంటామని కలనైన తలప లేము. శాంత పాలిట మృత్యు దేవతయై బావ పాత ప్రేమికురాలు తలవని తలంపుగ వీరింట్లో దిగింది. బావ స్నేహితురాలే గదా అని, ఆమెను శాంత చాల ఆదరించింది గాని ప్రణయ స్నేహితురాలని ఊహించ లేదు. రానురాను స్నేహితు లిద్దరూ ప్రణయవిలాసాల్లో మునిగి తేలు తుండే వారు. పవిత్ర ప్రేమను తెలుసుకున్న శాంత కామవాంఛకులోనైన వారి చర్యలను గమనించక తనకు గలుగ బోయే పాపాయిని గూర్చి మధురమైన కోర్కెలతో కలలు కంటూండేది. ఒక రోజు బావ రాత్రి 2 గం॥ వేళకు మితిమీరి త్రాగి వికార చేష్టలు ప్రదర్శిస్తూ తన ప్రియ స్నేహితురాలు శ్యామలతో వికటాట్ట హాసాలు చేస్తూ ప్రక్కమీద తూలి పోయాడు. అంత వరకూ భర్త రాకకు యెదురు చూస్తూ కునుకుపాట్లు పడుతున్న అక్కయ్య ఇవన్నీ కలలో జరుగుతున్నట్లే భావించి నిద్రా ముద్రిత అయినది. "శాంత స్థాన మెలా ఆక్రమిస్తానా" అని రోజులు గడుపుతున్న బావ ప్రియురాలు శాంత పరున్న గదిలో ప్రవేశించి సుఖ నిద్రలోనున్న ఆమె చీరపై స్పిరిట్ వొలక బోసి నిప్పంటించి చల్లగా జారిపోయింది. రాజ్య... మరి వ్రాయలేను మా శాంత ఆక్రందిస్తునట్టే వినిపిస్తున్నది రాత్రి గుండెనై బ్రతికి యున్నాను.........ఆ కేకలకు ఇరుగు పొరుగు వాళ్లు వచ్చి తలుపులు బాదినా జవాబులేదు తలుపులు విడగొట్టి ప్రవేశించే సరికి అక్క దిక్కులేనిదై కొనవూపిరితో మండుతోంది. ఇంతగోల జరిగినా బావకు తెలివిరాలేదు. తెలివొచ్చాక విచారించాడు. లాభమేమిటి? ఆసుపత్రిలో మా శాంత అసువులు బాసింది. త్రాగుడు ఫలితంగా నిండు గర్భిణి భార్య ప్రాణాలు బలి అయిపోయినవి.

నిద్రలో దగ్గరనున్న లైటు పడిపోయి శాంత మరణించిందని నమ్మింది గుడ్డి సంఘం—సోదరీ! మా నాన్న మరణానికే కుందుచున్న మా హృదయాలకి శాంత మరణ

మరణం చిత్రవధలాగ బాధిస్తోంది. ఈ దుర్భర శోకంతో అమ్మ మంచాన పడ్డది. ఆమెనెలా ఓదార్చగలను? ఇదీ మా పరిస్థితి. నీ దయగల జాబున కెదురు చూస్తాను.

ఇట్లు

" రాధ "

ఇదీ నేను చదివిన విషాదలేఖా వృత్తాంతం. మన సంఘంలో స్త్రీల జీవితాలు ఎన్నో రకాలుగా అంతమవుతున్నాయి. హింసింప బడుతున్నాయి. పురుషుడు ఇచ్ఛాను వర్తియై వివాహమైన భార్య గుండెలమీద సవతులను తెచ్చి పెట్టుటయే కాక ఆనందమనే పేరున తప్ప త్రాగి అజాగ్రత్తలో అబలల ప్రాణాలను గూడ బలి యొసగు చున్నాడు. స్త్రీ జాతి చిరకాలమునుండి పురుషుల యొక్క మనస్సు ననుసరించి హింసల నోర్పుతో భరించి అనుసరించినా ఇట్టి దుర్నీతి చర్యలు జరుగుతునే ఉన్నవి. పురుషుల స్వార్థపరత్వము వల్ల స్త్రీలు ఎంత అధోగతి నొందుచున్నారో ఇట్టి దురంత చర్యలే తెలుపు చున్నవి. సంఘ సంస్కర్త లెంత కృషి చేస్తే మాత్రం ఏమి లాభము?

"త్రాగుటకేనా? తల్లి కన్నది సంతానము" ఈ వాక్కు ప్రతి త్రాగుబోతు పురుషుడు తెలుసుకునే వరకూ స్త్రీల వేదనా పూరిత జీవితం సుఖించదు. కూలిచేసి జీవించే ప్రజలకు ఈ త్రాగుడు దురలవాటు మాన్పింప ఒక ప్రక్క పాల్పడు తుంటే—ధనవంతులు విద్యా వంతులగు పురుషులు కూడ తప్ప త్రాగి తందనాలాడుట కూడ దేశ దౌర్భాగ్యము కాదో?


# ఆంధ్ర మహిళా సభ

మైలాపూరు : : మద్రాసు.

మహిళాభ్యున్నతి పరమాశయముగా గల ఆదర్శ సంస్థ

| | |
|---|---|
| విద్యాశాఖ : | తెలుగు విద్వాన్, హిందీ, బెనారిస్ మెట్రిక్, ఇంటర్మీడియేట్ పరీక్షలకు శిక్షణ తరగతులు. |
| కళాశాఖ : | సంగీతము (గాత్ర వాద్యములు), భరతనాట్యము, చిత్రలేఖనము. |
| రాణీ రాజ్యలక్ష్మి పారిశ్రామిక శాఖ : | చేతికాగితపు పరిశ్రమ, కుట్టు, లేసు పని, ఇతర గృహ పరిశ్రమలు. |
| మతవిషయికము : | హైందవ మత ధర్మ ప్రచారము. |
| క్రీడా వినోదములు : (క్లబ్బు శాఖ) | విద్యార్థినులకు, సభ్యులకు ఇన్‌డోరు, అవుట్ డోరు ఆటలకు ఏర్పాట్లు. సభ్యురాంధ్ర స్నేహ సమావేశాలకు కేంద్రము. |

విద్యార్థినులకు హాస్టలు సౌకర్యములు